రాష్ట్రస్థాయి పోటీలకు గుడిలోవ విద్యార్థులు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం గుడిలోవ విజ్ఞాన విహార విద్యార్థులు మల్లాకంబ జిల్లా స్థాయి క్రీడ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు ఎల్.రమేష్ తెలిపారు. గుడిలోవలో జరిగిన జిల్లా స్థాయి (ఎస్.జీ.ఎఫ్.ఐ) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆటల పోటీలలో మల్లకాంబ పోటీలలో 12 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు నవంబర్ 8, 9 తేదీల్లో పశ్చిమగోదావరిలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తారని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను ఆర్గనైజింగ్ సెక్రటరీ వీ.దేముడు, సెక్రటరీ వి.శ్రీనివాసరావు, విజ్ఞాన విహార పాఠశాల ప్రధానాచార్యులు ఎం.రామకృష్ణ, ఎస్.వెంకటారావు విద్యార్థులను అభినందించారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర - పీఎం పాలెం: దీపావళి కానుకగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ బండలు ఉచితంగా ఇస్తామన్న హామీ అమలు చేసి ఇంకోపక్క నవంబరు 1వ తేదీ నుండి 6078 కోట్ల రూపాయలు విద్యుత్ చార్జీలు భారం మోపడం న్యాయం కాదని సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం మధురవాడ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిర్వహించిన నిరసనలో పైడిరాజు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు వలన ఉమ్మడి విశాఖ జిల్లాలో 25 లక్షలు వినియోగదారులైన పేద, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజలపై 15 కోట్లు రూపాయలు అదనపు భారం పడుతుందన్నారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచమన్న కూటమి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని పైడిరాజు కోరారు. అనంతరం విద్యుత్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావుకి పెంచిన చార్జీలు తగ్గించాలని సిపిఐ ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యురాలు ఎం డి బేగం, ఏరియా కార్యదర్శి వి.సత్యనారాయణ, కె.అరుణకుమార్, ఎంఎస్ పాత్రుడు, కె.రాం మహేష్, బి.కేశవయ్య, ఎన్.త్రినాథ్, ఎం.బంగారయ్య, షేక్ కాళీషా, జి.వేళంగినిరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ హెల్త్ సిటీలో

విశాలాంధ్ర - విశాఖ: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీల వల్ల ప్రజలపై రూ. 6072.86 కోట్ల భారం పడుతుందని సీపీఐ తూర్పు నియోజకవర్గం కార్యదర్శి షేక్ రెహమాన్ అన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా ఆరిలోవ హెల్త్ సిటీలోని రెయిన్ బో పిల్లల ఆసుపత్రి నుంచి ఈపీడీసీఎల్ సెక్షన్ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు యూనిట్ రూ. 1.58 పెంచారని అన్నారు. దీని ప్రభావం అన్ని వర్గాల ప్రజలపై పడుతుందని చెప్పారు. పెంచిన ఛార్జీలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈపీడీసీఎల్ జేఈ రామచంద్ర రావు కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అత్తిలి విమల, ఏ.దేవుడమ్మ, కే.లక్ష్మణరావు, సిహెచ్ కాసుబాబు, ఏ.రవి, ఇ.అప్పలరాజు, వి.పుష్పలత, వి.శ్రీను, కే.అన్వేష, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టౌన్ కొత్త రోడ్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద

ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం కరెంటు ఛార్జీలను పెంచి భారాలు వేయడం దుర్మార్గమైన చర్య అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. మన్మథరావు, సీఎస్ క్షేత్రపాల్ విమర్శించారు. టౌన్ కొత్త రోడ్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 30 శాతం కరెంటు ఛార్జీలను తగ్గిస్తానని చేసిన వాగ్దానాన్ని చంద్రబాబు మరిచిపోయి రూ.6072 కోట్ల భారం వేయడాన్ని ప్రజలు సహించలేరని అన్నారు. నవంబర్ 1 నుండి ప్రతి యూనిట్‌పై 1.58 పైసలు పెరుగుతుందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీతో దోస్తీ చేస్తూ కార్పొరేట్‌కి కొమ్ము కాసే విధంగా పాలన సాగిస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. తక్షణం పెంచిన కరెంటు ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మికులు పాల్గొన్నారు.

సంకివలస సబ్ స్టేషన్ వద్ద

పెంచిన విద్యుత్ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జీఎస్‌జె అచ్యుతరావు డిమాండ్ చేశారు. సంకివలస సబ్ స్టేషన్ వద్ద ఇచ్చిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీల వల్ల సామాన్య, మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని అన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల కారణంగా కారణంగా ప్రజలు ఆర్థిక భారాన్ని మోస్తున్నారని చెప్పారు. విద్యుత్ ఛార్జీల పెంపు వారిపై మరింత భారం కానుందని అన్నారు. వ్యాపారులు కూడా దీనివల్ల ఇబ్బంది పడతారని అన్నారు. సామాన్య మధ్యతరగతి ప్రజలు చిన్న వ్యాపారులు రైతులకు ప్రత్యేక సబ్సిడీ ఇవ్వాలని కోరారు. ప్రజాభిప్రాయ సేకరణ జరిపిన తరువాతే ప్రజల అభిప్రాయం మేరకు విద్యుత్ చార్జీలు పెంచాలన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు వల్ల సామాన్య మధ్య తరగతి ప్రజలు ఇతర ఖర్చులను తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో సీపీఐ నాయకులు అల్లు బాబురావు, కానూరి రాంబాబు, చిల్ల రాంపైడి, నూలు ఆదినారాయణ, అల్లం గోవింద, సన్యాసిరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం 61వ వార్డు మల్కాపురం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ పశ్చిమ నియోజకవర్గ కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని, సామాన్య ప్రజల జీవన సౌలభ్యం దృష్ట్యా చార్జీలను తగ్గించేలా సమీక్ష చేయవలసిన అవసరం ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా పెంచిన చార్జీలను ప్రజలు భరించలేక ఈ నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నప్పటికీ తీరు మారలేదని తీరు మార్చుకోకపోతే మరింత ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు, పార్టీ విశాఖ జిల్లా సమితి సభ్యులు గండి అప్పారావు, నాయకులు త్రినాథ్, కామేశ్వరరావు, కే.శ్రీనివాస్, వై.కనకేశ్వరరావు, బి.వెంకట్, డి.గోపి తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే విరమించుకోవాలని సీపీఐ నాయకులు ఆటోనగర్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ, సీపీఐ జిల్లా సమితి సభ్యులు కెంగువ అచ్యుతరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలలకే 2022-2023 సంవత్సరానికి ట్రూ అప్ చార్జీలు పేరిట ప్రజలపై విద్యుత్ భారం మోత మోగించిందనిన్నారు. అధికారంలోకొస్తే విద్యుత్ చార్జీలు నియంత్రిస్తామని విద్యుత్ చార్జీలు భారం తగ్గిస్తామని హామీ ఇచ్చి మూడు నెలల్లోనే కూటమి ప్రభుత్వం చుక్కలు చూపిస్తుందని మండిపడ్డారు. ఇప్పటికే నిత్యావసర ధరలు పెరుగుదలతో సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రజలపై విద్యుత్ భారం మోపడం సరికాదన్నారు. స్మార్ట్ మీటర్లు ఒప్పందాన్ని రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లతో అనేక కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది ఉపాధి కోల్పోతారని అన్నారు. అనంతరం ఏపీ ఈపీడీసీఎల్ ఏఏవో, ఏడీలకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పప్పు అప్పారావు, పల్లేటి పాలయ్య, గుడివాడ గురునాథరావు, పి. పోతన్న, మహిళా నాయకురాలు కె.వనజాక్షి, కె.పద్మ, సోమేశ్, చిన్నారావు జి.ఓంకార్, శేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాల్సిందేనని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు ఆర్.శ్రీనివాసరావు, సమితి సభ్యులు వై.రాంబాబు డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలకు పెనుభారంగా మారుతున్న విద్యుత్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ శ్రేణులు గోపాలపట్నం దరి వెంకటాపురం విద్యుత్ కార్యాలయం వద్ద భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 వేల 072.8 కోట్ల రూపాయల తీవ్రమైన ఆర్థిక భారం ప్రజలపై పడుతోందని ఆవేదన వెలిబుచ్చారు. యూనిట్‌కు రూ.1.88 పెరుగుతూ నవంబర్ 2014 నుండి 15 నెలల కాలానికి వసూలు చేయడం వలన సామాన్య కుటుంబాలకు పెను భారం కానుందని అన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల కారణంగా, రైతులు, చిన్న వ్యాపారులు సతమతమవుతున్న పరిస్థితుల్లో విద్యుత్ ఛార్జీల పెంపు వల్ల సామాన్యుల జీవనోపాధి మరింత కష్టతరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్ చార్జీలను తక్షణమే రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల విధానం కూడా వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎస్.ఆసిరి నాయుడు, అరుణ, శ్రీరామ్, రమణ, అనురాధ, రామరావు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ముఖ్య కూడళ్లలో సైన్ బోర్డులు ఏర్పాటు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: గతంలో 75వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ పులి లక్ష్మీబాయి వెంకట రమణా రెడ్డి వినతి మేరకు ఏపీ ఆర్టీసీ గాజువాక డిపో వారు 75వ వార్డులోని ముఖ్య కూడళ్లలో బస్ వివరాలు - వాటి సమయాలతో సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. సమస్యపై వెంటనే స్పందించి సైన్ బోర్డుల ఏర్పాటుకు సహకరించిన గాజువాక డిపో మేనేజర్ ప్రమీలకి, ఆర్టీసీ రాజుకి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణా రెడ్డి, స్థానిక నాయకులు ములకలపల్లి పెంటయ్య, నీలాపు అప్పల రెడ్డి, పులి శ్రీరామ రెడ్డి, అచ్చి రెడ్డి, దొమ్మేటి పెరుమాళ్, ముద్దుర్తి శ్రీరామ మూర్తి, బస అప్పల రెడ్డి, పిట్ట కుంచారావు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

I.A. 106/2023 O.S.1328/2021

Between:

Sri. Duvvi Yerrayya Reddy .....Petitioner/plaintiff

And:

1.Smt.Gudivada Navaratnam (Died)
2.Sri.Gudivada John Joseph, s/o late Babu Rao, aged 58 years, Residing at D.No.9-17-26, Opp: Amulya Enclave, CBM compound Visakhapatnam - 530003.
3.Smt.Adwin, aged 48 years, w/o late Gudivada Vijay Ratnam Kumar (2nd son of Defendant) s/o late Gudivada Babu Rao, aged 48 years, Residing at c/o Joseph (adwin brother) D.No. 9-15-1, Flat No16, Prinice Apartments-13, Opp: ,Shoppers stop lane, CBM compound, Visakhapatnam - 530003.
4.Sri. Gudivada Nickoles, s/o G.Babu rao, aged 52 years, Residing at D.No .9-41-21, Pithapuram colony, Andhra bank Lane, Visakhapatnam-530003.
5.Smt. Jyothi Baid, w/o Baid Charitra Kumar, D/o late G.Babu Rao, aged 49 years, Residing at D.No.53-13-2, Resapuvanipalem, Opp: Swarna bharathi Indoor Stadium, Visakhapatnam - 530013.

.....Respondants/ Defendant's

నోటీసు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పై వ్యాజ్యంలో సదరు ప్రతివాదులు తేదీ 5/12/2024న ఉదయం 10.30 గంటలకు సదరు కోర్టులో స్వయంగా గాని, ఏజెంట్ ద్వారా గాని వకీల్ ద్వారా గానిహాజరు కావాల్సిందిగా కోరుతున్నాము. లేని యెడల సదరు దావా మీ పరోక్షంలో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఇట్లు
జి.శివప్రసాద్, అడ్వకేట్
విశాఖపట్నం: ఫోన్ 8688884963

2న ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రాథమిక సమాచారం ప్రకారం నవంబర్ 02వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు రానున్నారని, దానిలో భాగంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులు, 100 రోజుల ప్రణాళిక తదితర అంశాలపై సమీక్షించ నున్నారని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. అధికారులంతా ఆయా శాఖల పరిధిలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులు, 100 రోజుల ప్రణాళికలో చోటు కల్పించిన అంశాలు, ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకోవాలని, అన్ని రకాలుగా సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం జిల్లాలోని అన్ని విభాగాల అధికారులతో ప్రాథమిక సమీక్ష నిర్వహించారు. ఒక్కో విభాగం తాలూక నివేదికలను పరిశీలించారు. మార్పులు చేర్పులపై సూచనలు చేశారు. జిల్లా ప్రగతికి సంబంధించిన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, సంక్షిప్త రూపంలో నివేదికలను తయారు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి అడిగిన అంశాలకు సూక్ష్మంగా సమాధానం ఇచ్చేలా సంసిద్ధం కావాలని హితవు పలికారు. తమ శాఖల పరిధిలో రాష్ట్ర స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలు, అనుమతుల విషయంలో ఏమైనా పెండింగ్ ఉంటే నేటి సాయంత్రం లోగా పరిష్కరించుకోవాలని చెప్పారు. అధికారులు ప్రతి అంశంపైనా స్పష్టత, పూర్తి అవగాహనతో ఉండాలని సూచించారు. ఏర్పాట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని జిల్లా రెవెన్యూ అధికారికి చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ అధికారికంగా ఇంకా వెలువడాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్. భవానీ శంకర్, సీపీవో శ్రీనివాసరావు, ఇతర విభాగాల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా గంటా రవితేజ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు తనయులు, యువ నాయకులు గంటా రవితేజ జన్మదిన వేడుకలు భీమిలి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంటా రవితేజ మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు సూచనలతో ఆయన మార్గదర్శకత్వంలో భీమిలి నియోజకవర్గ పురోగతికి తన వంతు కృషి చేస్తానన్నారు. దీపావళి పండగ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు, భీమిలి నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు వారి జీవితాలలో మరింత శోభ, వెలుగులు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ముఖ్య నాయకులు మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జిలు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా పార్లమెంటరీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రన్నింగ్ పోటీలకు సిర్లపాలెం విద్యార్థినీలు

విశాలాంధ్ర - ఆనందపురం: రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలకు సిర్లపాలెం విద్యార్థులు ఎంపికయ్యారు. విశాఖపట్నం ఆంధ్రయూనివర్సిటీ మెడికల్ కాలేజీ గ్రౌండ్‌లో జరిగిన ఉమ్మడి విశాఖపట్నం (విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి) జిల్లాల అథ్లెటిక్స్ పోటీలలో సిర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుచున్న రేగాని హర్షిణి 600 మీటర్స్ పరుగులో పాల్గొని ప్రథమ స్థానం సాధించగా, రేగాని శృతిక 400 మీటర్స్ పరుగులో మొదటి స్థానం, 100 మీటర్స్ సెకండ్, 200 మీటర్స్ సెకండ్ స్థానం సాధించారు. వీరు త్వరలో ఏలూరు జిల్లాలో జరగబోవు రాష్ట్రస్థాయి పరుగు పోటీలలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తరుపున పాల్గొంటారని పీడీ బుత్తల సత్యం తెలియజేశారు. పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హర్షిణి శృతికాను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందించారు.

అప్పన హుండీ ఆదాయం రూ.1.70 కోట్లు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి హుండీ ఆదాయం రూ.1,70, 22,043/-లు వచ్చినట్టు కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు తెలిపారు. అలాగే బంగారం, వెండి కూడా హుండీలో ఆదాయం చేకూరినట్టు తెలిపారు. హుండీ లెక్కింపులో దేవస్థానం సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

కృష్ణాపురం, సుంకరపేటలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం కృష్ణాపురం, సుంకరపేట గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎంపీఎస్ చలం తెలిపారు. భీమిలి డివిజన్ సహాయ సంచాలకులు బి.విజయ ప్రసాద్ రైతులతో మాట్లాడుతూ రబిలో రైతులందరూ మొక్కజొన్నతో పాటు రాగులను కూడా సాగు చేసుకోవడం వల్ల మంచి ఆదాయం పొందవచ్చు అని తెలియజేశారు. రాగులు విత్తనాలు కావలసిన రైతులు మద్ది,

గంధవరం, అనంతవరంలో అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. అలాగే పెసలు, మినుములు నవంబర్ మొదటి వారంలో మండల వ్యవసాయ కార్యాలయం వద్దకు రానున్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా వనరుల కేంద్రం సహా వ్యవసాయ సంచాలకులు సిహెచ్ సుబ్రహ్మణ్యం, మార్కెట్ కమిటీ సూపర్వైజర్ మేరీ కుమారి, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మహేష్, వ్యవసాయ అధికారి సురేష్, వీఏఏవై శివ సాయి, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - మల్కాపురం: ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు పిలుపునిచ్చారు. అక్టోబర్ 31 గురువారం పారిశ్రామిక ప్రాంతం సింధియా న్యూ కాలనీ, మల్కాపురం, గొల్లల పాలెం ప్రాంతాల్లో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి పారిశ్రామిక ప్రాంత ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉదయం 6 గంటలకు సింధియా జంక్షన్‌కు తరలిరావాలని పిలుపునిచ్చారు.

కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ కృషి ఎనలేనిది

విశాలాంధ్ర - విశాఖ సిటీ: కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ కృషి ఎనలేనిదని జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పడాల రమణ అన్నారు. ఏఐటీయూసీ 105 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఎంవిపి కాలనీలో ఉన్న జీవీఎంసీ జోన్ 2 ఎంఎస్ఎఫ్‌లో యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.ప్రకాష్ జెండా ఆవిష్కరణ చేయగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద యూనియన్ అధ్యక్షులు పడాల రమణ జెండా ఆవిష్కరణ చేశారు.

పెరుగుతున్న జనాభాకు అను గుణంగా జీవీఎంసీలో సిబ్బందిని పెంచాలని అన్నారు. అనేక సంవత్సరాలుగా జీవీఎంసీలో సేవలం దిస్తున్న మినిమం టైం స్కేల్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ సారథ్యంలో జీవీఎంసీ ఉద్యోగులు, కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.సత్యనారా యణ, యూనియన్ నాయకులు లింగాల వెంకటేష్, డి.ప్రసాద్, కొర్రాయి వాసు, సబ్బి రమేష్, అప్పాజీ, ఓమ్మి సీతారాం, లీలా ప్రసాద్, కరుణాకర్, రాజు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌ల సంక్షేమ బోర్డు సాధనకై పోరాడాలి

ఏఐటీయూసీ నేత వామనుమూర్తి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం శ్రీ విజయ దుర్గ ఆటో స్టాండ్‌లో ఏఐటీయూసీ జెండాను స్టాండ్ అధ్యక్షులు వై.వెంకట్ ఎగరవేశారు. అనంతరం జరిగిన సభను ఉద్దేశించి ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్లపై ఆర్థిక భారాలు వేసే జీవో నెంబర్ 21 31 రద్దు చేస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన 2023 నూతన మోటార్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయాలని, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగ పరిశ్రమను కాపాడాలని డిమాండ్ చేశారు. అంతకుముందు కామ్రేడ్ గురుదాస్ గుప్తా మృతికి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో కేలం శివ, హెచ్.శేఖర్, ఎస్.సుధాకర్, పి.నరేష్, చంటి పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

I.A. 107/2023 O.S.1328/2021

Between:

Sri. Duvvi Yerrayya Reddy .....Petitioner/plaintiff

And:

1.Smt.Gudivada Navaratnam (Died)
2.Sri.Gudivada John Joseph, s/o late Babu Rao, aged 58 years, Residing at D.No.9-17-26, Opp: Amulya Enclave, CBM compound Visakhapatnam - 530003.
3.Smt.Adwin, aged 48 years, w/o late Gudivada Vijay Ratnam Kumar (2nd son of Defendant) s/o late Gudivada Babu Rao, aged 48 years, Residing at c/o Joseph (adwin brother) D.No. 9-15-1, Flat No16, Prinice Apartments-13, Opp: ,Shoppers stop lane, CBM compound, Visakhapatnam - 530003.
4.Sri. Gudivada Nickoles, s/o G.Babu rao, aged 52 years, Residing at D.No .9-41-21, Pithapuram colony, Andhra bank Lane, Visakhapatnam-530003.
5.Smt. Jyothi Baid, w/o Baid Charitra Kumar, D/o late G.Babu Rao, aged 49 years, Residing at D.No.53-13-2, Resapuvanipalem, Opp: Swarna bharathi Indoor Stadium, Visakhapatnam - 530013.

.....Respondants/ Defendant's

నోటీసు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పై వ్యాజ్యంలో సదరు ప్రతివాదులు తేదీ 5/12/2024న ఉదయం 10.30 గంటలకు సదరు కోర్టులో స్వయంగా గాని, ఏజెంట్ ద్వారా గాని వకీల్ ద్వారా గానిహాజరు కావాల్సిందిగా కోరుతున్నాము. లేని యెడల సదరు దావా మీ పరోక్షంలో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఇట్లు
జి.శివప్రసాద్, అడ్వకేట్
విశాఖపట్నం: ఫోన్ 8688884963

శివాలయంలో మాస శివరాత్రి పూజలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ బిసి గేటు లోపల గల శ్రీ పర్వతవర్ధిని సమేత రామ లింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం మాస శివరాత్రి సందర్భంగా మహాశివునికి రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.

రుత్వికుల ఆధ్వర్యంలో వేకువ జాము నుండి మహా శివునికి అభిషేకాలు నిర్వహించి, పర్వత వర్ధిని అమ్మవారికి కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో గల శ్రీదేవి బుదేవి సమేత వెంకటేశ్వర స్వామి, శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆంజనేయ, అయ్యప్ప స్వామి వార్లతో పాటు నవగ్రహాలకు విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు భద్రు నాయక్, సురేంద్ర, యేల్లేటి శ్రీనివాసరావు, డి.కనక రెడ్డి, నడుపూరు శ్రీనివాస్, నాగభూషణం, సుధాకర్, రామచంద్రరావు, వర్మ, ఆలయ పురోహితులు నాగేశ్వర శర్మ, మహాదేవ్ పాల్గొన్నారు. అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమనికి విరాళాలు అందజేసిన డి.శివరామకృష్ణకు ధన్యవాదములు తెలియజేసారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర - భీమిలి: ఎస్‌విఎల్‌ఎంఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మంజుల మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్యను అభ్యసించి జీవితంలో అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని సేవా దృక్పథం అలవర్చుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది పాల్గొని విద్యార్థులు ర్యాగింగ్, మత్తు పదార్థాలు వంటి దురాలోచనలు రాకుండా క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. సీనియర్ విద్యార్థులు మాట్లాడుతూ ఎస్వీఎల్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఉన్న మంచి అవకాశాలను జూనియర్ విద్యార్థులు అందిపుచ్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జూనియర్ విద్యార్థులకు నిర్వహించిన వివిధ ఆట పోటీలకు బహుమతులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.

గోవాలో చిందులు వేయడానికే కార్పొరేటర్ల అధ్యయన యాత్ర...?

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు ప్రజా ధనంతో అధ్యాయన యాత్ర చేసారని, ఈ యాత్రలో ఏం నేర్చుకున్నారని, విశాఖ నగర అభివృద్ధికి ఏం చేయబోతున్నారని మేధావులు, విశాఖ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ యాత్రకు ప్రజా ధనం ఎంత ఖర్చు చేసారు , ఖర్చుని కూడ ప్రకటించాలని విశాఖ వాసులు డిమాండ్ చేశారు. ఈ యాత్రకు సంబంధించి ఏం అధ్యాయము చేసారు అనే దానిపై చిత్రాలు, వీడియోలు విడుదల చెయ్యాలని, వివిధ రాజకీయ పార్టీల నేతలు కూడా కోరుతున్నారు. ప్రతి ఏటా అధ్యయన యాత్రల పేరిట ప్రజల పన్నులు ద్వారా వచ్చిన ధనాన్ని వృధా చేస్తూ షికారు యాత్రలు చేస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. 90, 98 వ వార్డ్ కార్పొరేటర్లు బమ్మిడి రమణ పీవీ నరసింహం గోవాలో ఒక బోటులో ఆట, పాటలతో చిందులు వేస్తున్న వీడియో భయటకి వచ్చింది, అధ్యయన యాత్రలో ఇది ఒక దృశ్యమేనని ఇంకా అనేక ఘనకార్యాలు చేసి ఉంటారని మరి కొంతమంది ఆరోపిస్తున్నారు. పలువురు కార్పొరేటర్లు ఆదివారం గోవాలో మద్యం మత్తులో ఉండి ఫ్లైట్ కూడా మిస్ అయ్యారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ నుంచి హెచ్‌డిఎఫ్‌సి ట్రూ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖపట్నం: హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ ఈక్విటీ రీసెర్చ్, బ్రోకింగ్ మరియు ఫైనాన్షియల్ డిస్ట్రిబ్యూషన్‌లలో విశ్వసనీయమైన పేరుగా కంపెనీ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తుచేస్తూ, తన కొత్త వెల్త్ అడ్వైజరీ ఆఫర్‌ను ప్రారంభించింది. 20 సంవత్సరాలకు పైగా స్టాక్‌బ్రోకర్‌గా మరియు 5.7 మిలియన్లకు పైగా క్లయింట్లు డిజిటల్‌గా మరియు దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 250 కి పైగా శాఖలలో విస్తృతంగా చేరుకోవడంతో, హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ ఇప్పుడు హై-నెట్-వర్త్ కోసం సమగ్ర సంపద సలహా పరిష్కారాలను అందించడానికి తన సేవా పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తోంది. వ్యక్తులు (హెచ్‌ఎన్‌ఐ లు), అల్ట్రా-హై-నెట్-వర్త్ వ్యక్తులు (యుహెచ్‌ఎన్‌ఐ లు), కుటుంబ కార్యాలయాలు మరియు కార్పొరేట్ ట్రెజరీలు. ఈ కొత్త ఆఫర్‌తో, హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ వ్యక్తిగతీకరించిన, అధునాతన ఆర్థిక పరిష్కారాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది,

జాగరూకత అవగాహన వారోత్సవాలు

విశాలాంధ్ర - ఆనందపురం: భారతీయ ప్రభుత్వంచే 'జాగరూకత అవగాహన వారోత్సవం 2024 - నిజాయితీ సంస్కృతి ద్వారా దేశ శ్రేయస్సు' అనే కార్యక్రమాన్ని కెనరా బ్యాంక్ ఆనందపురం శాఖ అధికారులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు ఓయూత్సాహికంగా పాల్గొని 'అవినీతి ఎదుర్కోవలసిన విధానం' అనే అంశంపై చర్చ జరిపారు. కెనరా బ్యాంకు మేనేజర్ శ్రీ దాసరి శరత్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని దేశ అభివృద్ధి లో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. కె. పట్నాయక్ ఇతర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యావరణహిత దీపావళి ప్రతిఒక్కరు జరుపుకోవాలి

సన్ ఇనిస్టిట్యూట్‌లో ఘనంగా గ్రీ దివాళి వేడుకలు

విశాలాంధ్ర -విశాఖపట్నం: ప్రతి ఒక్కరు పర్యావరణహిత దీపావళి జరుపుకోవాలని తద్వారా మనమంతా ఆరోగ్యకరంగా ఉండేందుకు దోహదపడుతుందని సన్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశా జాస్తి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం సన్ క్యాంపస్‌లో 'గ్రీ దివాలి' వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. తెలుగు సాంప్రదాయమైన వివిధ రకాల 21 వెరైటీలు వంటకాలను ప్రదర్శించారు. పర్యావరణహిత దీపావళి టపాసులు కాల్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆధ్యాత్మిక భావాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఆశా జాస్తి మాట్లాడుతూ ప్రస్తుత తరం విద్యార్థినీ విద్యార్థులకు మన చరిత్ర, విశిష్టత గురించి తెలియజేయడమే తమ ముఖ్య ఉద్దేశమన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాల్సిన అవసరం ఆవశ్యకత మనందరిపై ఉందన్నారు. మన సాంప్రదాయాన్ని గౌరవించుకోవడం ద్వారా భవిష్యత్తు తరాలకు పండుగలు విశిష్టతను తెలియజేసే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

భూములను కాపాడమన్న వారిపైనే ఫిర్యాదులు

విశాలాంధ్ర - పద్మనాభం: మండలంలోని అయినాడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారు దేవాలయం భూములను అన్యాక్రాంతం చేసిన వ్యక్తులే స్పందన కార్యక్రమంలో పద్మనాభం తహశీల్దారులకు పలుమార్లు ఫిర్యాదు చేస్తున్నారని, ఆ గ్రామానికి చెందిన సర్పంచ్ అరం జ్యోతి వర్గీయులు బుధవారం పద్మనాభం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అదే గ్రామ రెవెన్యూలో సర్వే నెంబర్ 5/2లో 7 ఎకరాలు 34 సెంట్లు భూమి అమ్మవారి పేరు మీద రికార్డుల్లో పూర్వం నుండి నమోదయి ఉందని, అయితే ఇదే భూమి కొంతమంది రైతుల దగ్గర ప్రతి ఏడాది అమ్మవారికి కవులు (శిస్తు) చెల్లిస్తూ సాగు చేసుకుంటున్నారు. ఇదే రైతులు ఆ గ్రామానికి చెందిన కొంతమంది పెద్దలు, అప్పట్లో వారి అధికారాన్ని అడ్డం పెట్టుకొని. సాగులో ఉన్న రైతులతో 2015 జనవరి 2న అప్పటి తాసిల్దార్ సుమతి బాయ్‌తో అమ్మవారి పేర్లు తీసేసి రైతులు పేరు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ వర్గీయులు జిల్లా ఉన్నతాధికారులకు మీడియాకు ఫిర్యాదు చేయడంతో 2017 ఆగస్టు ఒకటో తేదీన అదే తహశీల్దారు రికార్డును యధావిధిగా కొనసాగించారు. షాక్‌లో ఉన్న రైతులతో ప్రస్తుతం అమ్మవారి భూములు రేకుల షెడ్లు వేయించి, సొంతం చేసుకొని అమ్మకాలు చేసుకుందామని ఉద్దేశంతో ప్రస్తుతం ఏర్పాట్లు చేస్తున్నారని ఫిర్యాదుల పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం తాసిల్దార్ ఆనందరావు. రాజ్యలక్ష్మి అమ్మవారు భూమిలో ఎటువంటి కట్టడాలు ఉన్న తొలగిస్తామని హామీ ఇచ్చారు. వారం రోజుల్లో సమగ్ర దర్యాప్తు చేసి అమ్మవారి భూమిపై ఎటువంటి ఆక్రమణలు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో హైకోర్టు కూడా అమ్మవారి ఆ భూములు అమ్మవారి భూము లుగా నిర్ధారణ చేసింది ని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం అదే అక్రమణదారుడు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లి పట్టాలు కావాలని దరఖాస్తులు చేస్తున్నారని తెలిపారు. అమ్మవారి భూమిని కాపాడమన్న వారిపైనే తిరుగు అక్రమ ఫిర్యాదులు చేస్తున్నారని అయినాడు గ్రామస్తులు వాపోయారు. అక్రమార్కులుకు అన్ని అండదండలు పుష్కలంగా ఉండటం వల్ల మాకు ఎదురు లేదు నచ్చినట్లు కబ్జా చేసి అమ్మవారి భూములను అమ్మకాలు చేపడతామని విధంగా తిరిగి గ్రామస్తులపైనే ఫిర్యాదులు చేస్తున్నారని స్థానిక గ్రామస్తులు తెలియజేశారు.

టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

సీఐ చింత వాసునాయుడు

విశాలాంధ్ర - ఆనందపురం: దీపావళి పండగ సందర్భంగా దీపావళిలో మందు గుండు సామగ్రి విక్రయాలలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి నగర డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అజిత ఐపీఎస్ ఆదేశాల మేరకు కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింత వాసునాయుడు బుధవారం విలేకరుల సమవేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండగ సందర్భంగా ప్రజలు, అమ్మకం దారులు నిభందనల ను తప్పనిసరిగా పాటించాలన్నారు. అనుమతులు లేకుండా బానసంచాను అమ్మిన, అనదికారికంగా బాణాసంచా నిల్వలు చేసిన చర్యలు తీసుకుంటామని తెలియచేసారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారి సూచనల మేరకు కాంతిని ఉద్గారం చేసేవి తప్ప ధ్వనిని ఉద్గారం చేసే బానసంచాను రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నిషేధించడం జరిగిందన్నారు. ప్రజలందరూ రాత్రి 8 నుంచి 10 గంటల వరకు బానసంచాను కాల్చుకోవాలని సూచించారు. ప్రతి రెండు దుకాణాల మధ్య కనీసం 15 అడుగుల దూరం పాటించాలని, ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలతో కాల్చాలన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. సురక్షితంగా పండుగ జరుపుకునేందుకు చేయాల్సిన, చేయకూడని అంశాలను వివరించారు. చిన్నారులు తల్లితండ్రుల పర్యవేక్షణలోనే బాణాసంచా కాల్చాలని బాణాసంచా కాల్చేటపుడు కాటన్ దుస్తులు ధరించి రోడ్డు వెంబడి వెళ్ళే వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా టపాసులు కాల్చేటప్పుడు ముందుజాగ్రత్తగా బకెట్‌లలో నీరు అందుబాటులో ఉంచుకొని జాగ్రత్త వహించాలన్నారు. లైసెన్స్ ఉన్న దుకాణంలో మాత్రమే బాణాసంచాను కొనుగోలు చేయాలని, బాణసంచా ప్యాకెట్‌పై ముద్రించిన తయారీ తేదిని చూసుకుని, ప్యాకెట్ పై తయారీదారు ముద్రించిన జాగ్రత్తలను పాటించాలన్నారు. పెద్దలు టపాసులు కాల్చేటపుడు పిల్లలను దూరంగా ఉంచాలని, ప్రథమ చికిత్సకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనుకోని ప్రమాదం జరిగి గాయాలు అయితే తక్షణం సమీపంలోని ఆస్పత్రికి తరలించాలన్నారు. ఇంటిలోపల బాణాసంచా కాల్చకూడదని, సగం కాలిన టపాసులను మళ్ళీ వెలిగించే ప్రయత్నం చేయడం, ముట్టుకోవడం ప్రమాదకరం అన్నారు. గాజు సీసాలు, ఇనుప రేకులతో కూడిన డబ్బాలలో బాణసంచా కాల్చడం చాలా ప్రమాదకరమన్నారు.

హోంమంత్రి అనిత స్పందించాలి
పనిమనిషి గంగను కొట్టిన పోలీసులను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం చేపట్టిన పటిష్టమైన చర్యలను అమలు చేయాల్సిన పోలీసులే గంగ అనే ఇంటిపని చేసుకునే మహిళపై అమానుషంగా, చట్టవ్యతిరేకంగా ప్రవర్తించి, స్టేషన్‌లో కొట్టి కాలు విరగ్గొట్టిన ఘటన జరిగి (4రోజులు అవుతున్నా) నేటికీ రాష్ట్ర ప్రభుత్వం, హెూంమంత్రి అనిత స్పందించకపోవడాన్ని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. తక్షణం స్పందించాలని డిమాండ్ చేశారు. ఆక్సిజన్ టవర్స్‌లో గంగ అనే మహిళ ఇళ్లల్లో పనిచేసుకుంటూ జీవిస్తుందని, ఆమెపై ఆ ఇంటి యజమాని ప్రియాంక నల్లపూసలు పోయాయని గంగ ఆ నల్లపూసలు దొంగతనం చేసిందని ఈ నెల 26న ఎంవిపి క్రైం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. ఈ ఫిర్యాదుపై పోలీసులు విచారణ పేరుతో గంగను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్ళి లాఠీతో కొట్టారని, గంగ ఎడమకాలు విరిగిపోయిందని, నల్లపూసలు ఎక్కడ తాకట్టు పెట్టావో చెప్పాలని ఇద్దరు మహిళా కానిస్టేబుల్స్ గంగ చాతిపై కూర్చొని ఆమె కదలకుండా కాళ్లు పట్టుకొని ఎస్ఐ నరవ జగదీష్ ఆమె అరికాళ్లపై లాఠీతోనూ, పైపుతోనూ వివరీతంగా కొట్టారన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సక్రమంగా విచారణ జరపకుండా అభాగ్యురాలిపై పోలీస్‌లు దాష్టికం చేశారన్నారు. విశాఖపట్నంలో పోలీస్ రాజ్యం నడుస్తోందని, ఈ మొత్తం వ్యవహారంలో హెూం మినిస్టర్ అనిత జోక్యం చేసుకొని పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. క్రిమినల్ కేసులు పెట్టాలని, పోలీసుల వల్ల కాళ్లు విరగబడ్డ గంగకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. తప్పుడు కేసు పెట్టిన ఇంటి యాజమానురాలు ప్రియాంకపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆక్సిజన్ టవర్స్‌లో వేధింపులకు గురవుతున్న ఇంటిపనివారల కోసం ప్రత్యేక గ్రీవెన్ సెల్ పోలీసులు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి పి.మణి, జిల్లా కమిటీ సభ్యులు వి.కృష్ణారావు, ఇంటిపనివారల సంఘం నాయకులు కె.కుమారి, మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పి.వెంకటరావు, అధ్యక్షులు జె.ఆర్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బీచ్ తీర ప్రాంతాన్ని, కాపులుప్పాడను పరిశీలించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ నగర సముద్ర తీర ప్రాంతాన్ని కలుషితం కాకుండా మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పి.కృష్ణయ్య జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ఆర్.కె.బీచ్ పరిసర ప్రాంతాలను జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ మాట్లాడుతూ బీచ్‌లో కాలువలు, గెడ్డలు ద్వారా సముద్రంలోనికి చేరే మురుగు నీరు ఒక కిలోమీటర్ వరకు పైపులైను ద్వారా చేరేలా చర్యలు చేపట్టాలని, తద్వారా సముద్ర తీర ప్రాంతం దుర్వాసన రాకుండా పరిశుభ్రంగా ఉంటుందని కమిషనర్‌కు సూచించగా, నగరంలో సీవరేజ్ ట్రీట్ ప్లాంట్లు డిసెంబరు 2024కు ఒకటి ఆగస్టు 2025 నాటికి ఒకటి సిద్ధం చేసి మురుగు నీరును సముద్రంలోకి శుద్ధి చేసి విడుదల చేసే ప్రక్రియ త్వరలో జరుపుతామని కమిషనర్ చైర్మన్‌కు తెలిపారు. అనంతరం చైర్పర్సన్ కాపులుప్పాడ డంపింగ్ యార్డ్, జిందాల్ వేస్ట్ టు ఎనర్జి ప్లాంటును జివిఎంసి అధికారులు, జిందాల ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ప్లాంట్ కు విశాఖ నగరం తో పాటు విజయనగరం, శ్రీకాకుళం, నెల్లిమర్ల ప్రాంతాల నుండి రోజుకు 1100 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను సేకరించి విద్యుత్ తయారి ప్రక్రియ జరుపుతున్నామని చైర్మన్ కు అధికారులు వివరించారు. ప్లాంట్ యొక్క పనితీరును పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జిందాల్ ప్రతినిధులు వివరించారు. అనంతరం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ ను డంపింగ్ యార్డు వద్ద ర్యాగ్ పిక్కర్స్ తో మాట్లాడుతూ వారి పనితీరును వివరాలను అడిగి తెలుసుకొని వారి కొరకు ప్రత్యేకంగా ఒక షెడ్డును ఏర్పాటు చేయాలని జివిఎంసి పర్యవేక్షక ఇంజినీరు గోవిందరావుకు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్ కు చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమాలలో జివిఎంసి ప్రధాన ఇంజనీరు పి.శివప్రసాద్ రాజు, పర్యవేక్షక ఇంజినీరు కె.వి.ఎన్.రవి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జాయింట్ చీఫ్ ఎన్విరాన్ మెంటల్ ఇంజినీరు కె.రమేష్, ఎన్విరాన్ మెంటల్ ఇంజినీరు పి.వి.ముకుందరావు, జోనల్ కమీషనర్లు కె.శివప్రసాద్, పి.సింహచలం, మల్లయ్యనాయుడు, కార్యనిర్వాహక ఇంజినీర్లు ఏడుకొండలు, రత్నాకర్ రెడ్డి, దిలీప్, జిందాల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలు అదుపు చేయాలి

ఐద్వా ఆధ్వర్యంలో వినూత్న నిరసన

విశాలాంధ్ర - విశాఖ సిటీ: పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు వెంటనే అదుపు చేయాలని, బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు ఉచితంగా సప్లై చేయాలని, ఫ్యూచర్ ట్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఐద్వా విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధరల నరకాసురుని వధ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి. పద్మ, వై.సత్యవతి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఈ ధరలు చూస్తే సామాన్య, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారన్నారు. ఉప్పులు, పప్పులు, చింతపండు, బియ్యం, ఉల్లిపాయలు, టమాటా, కూరగాయలు ధరలు వివరీతంగా పెరిగిపోయాయన్నారు. ప్రజలకి వస్తున్న ఆదాయానికి, ధరలకి అంతుపట్టలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రిజర్వ్ బ్యాంకు నిర్వహించిన సర్వేలో కన్స్యూమర్ కాన్ఫిడెన్స్ 93.3 % మంది ప్రజలు ధరలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు కూడా ఆకలితో ఎవరు పడుకోకూడదు అని, ఆకలి కారణంగా ఆత్మహత్యలు చేసుకోకూడదని చెప్పిందని, ఈ రెండు కూడా ప్రభుత్వ సంస్థలే చెప్పాయని, అయినప్పటికీ బీజేపీ టీడీపీ ప్రభుత్వాలకి దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా ఉందన్నారు. ఆహార ధాన్యాలు ఎఫ్‌సిఐ గోడెన్స్‌లో నిల్వలు బాగా పెరుగుతున్నాయని, వాటిని రేషన్ డిపోల ద్వారా సప్లై చేయాలని, కేరళలో ఇస్తున్నట్టుగా 14 రకాల నిత్యావసర సరుకులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకొని నిత్యావసర వస్తువులు ధరలు అదుపు చేయకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగి ఈ ప్రభుత్వాలకు సరైన బుద్ధి చెప్తారని వక్తలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.వరలక్ష్మి, కె.అనురాధ, బొట్టా ఈశ్వరమ్మ, బి.భారతి, డి.కొండమ్మ, సుజాత, వి.ప్రభావతి, ఎల్.కామేశ్వరి, గీతాంజలి, కె.కుమారి, కె. చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణ కేంద్రాలన్నీ లైసెన్సులు పొందాల్సిందే

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు విశాఖ జిల్లాలో ఇప్పటి వరకు లైసెన్సులు కోసం నమోదు చేసుకోని బాలల సంరక్షణ కేంద్రాలు తక్షణమే జువైనల్ జస్టిస్ చట్టం సెక్షన్ 41 ప్రకారం అనుమతులు పొందేలా ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు జిల్లా అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం సూచించారు. బుధవారం ఎంవిపి కోలనిలో గల స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, బాలల సంక్షేమం, సంస్కరణల సేవలు మరియు వీధి బాలల సంక్షేమ శాఖ,జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు, సిబ్బందితో జరిగిన సమావేశంలో సీతారాం మాట్లాడారు. జువైనల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, రక్షణ)చట్టం 2015, సవరించిన 2022 నిబంధనలు 21 ప్రకారం ఇప్పటి వరకు విశాఖ జిల్లాలో చట్టంతో విభేదించబడ్డ పిల్లల సంక్షేమ కోసం పూర్తిగా గానీ, పాక్షికంగా రక్షణ సంరక్షణ గాని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాలు, ప్రభుత్వేతర సంస్థలు, స్వంత నిధులతో, నిధులు లేకుండా నడపబడుతున్న బాలల సంరక్షణ కేంద్రాలు ఇప్పటివరకు నమోదు అయినవి, కాకుండా ఇంకా మిగిలి ఉన్న వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లైసెన్స్‌ల నమోదు ప్రక్రియకు ముందుకు రాని వ్యక్తులు, సంస్థలకు చట్టం 2015లో గల సెక్షన్లు 41,42 అనుసరించి అపరాధ రుసుములు, జైలు శిక్షలపై విరివిగా అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ లు ఈ లైసెన్సులు నమోదు ప్రక్రియ వేగవంతంగా జరిగేలా నూటికి నూరు శాతం ప్రణాళికాయుతంగా అడుగులు వేస్తున్నాయన్నారు. ఈ కేంద్రాల నమోదుకు అధిక స్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని రాష్ట్రంలోని అధికారులకు ఆదేశాలు జారీచేసినట్టు చెప్పారు. రాష్ట్రంలో నమోదుకాని పిల్లల రక్షణ, సంరక్షణ కేంద్రాలు దాదాపు ఉండకూడదన్న ఏకైక లక్ష్యంతో ఉన్నామని అన్నారు. అవసరమైతే ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసేందుకు మరిన్ని శాఖలను సమన్వయం చేసుకునేలా చర్యలు కోసం తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో ఇప్పటికే రాష్ట్ర ఉన్నతాధికారులకు, జిల్లాల కలెక్టర్లకు వివిధ ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. పూర్తి బాలల హక్కుల పరిరక్షణ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని సూచించారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రోజెక్ట్ డైరెక్టర్ జయదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలను అనుసరించి తాము జిల్లాలో శత శాతం లైసెన్సులు పొందేలా ఇప్పటికే ముమ్మర చర్యలు చేపట్టామని అన్నారు,ఇంకా లైసెన్సులు నమోదుకు అయిష్టంగా ఉండి తెరచాటున బాలల సంరక్షణ కేంద్రాలు నడిపితే వారిపై జువైనాల్ జస్టిస్ చట్ట ప్రకారం వివిధ చర్యలకు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.హెచ్.లక్ష్మీ, పి.ఓ.ఎన్.ఐ.సి.బి.మమత, లీగల్ కం ప్రొబేషనరీ ఆఫీసర్ ఐ.అనీజా కుమారి, సోషల్ వర్కర్ ఆనంద్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

భాస్కర్ విద్యానికేతన్‌లో దీపావళి వేడుకలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ పాఠశాలలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు దీపావళి పండుగ విశేషాలను విద్యార్థులకు వివరించారు. సత్యభామ చేతులలో నరకాసుర వధ వృంతాన్ని వివరించి, చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దీపావళి పండుగ జరుపుకుంటారని తెలిపారు. వాయు, శబ్ద కాలుష్యం లేని దీపావళి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 6 నుండి 9తరగతి విద్యార్థులకు మట్టి ప్రమిదలకు రంగులు అద్ది అందంగా తయారు చేసే పోటీలను(దియా పెయింట్) నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులు ప్రథమ బహుమతి యస్.సహస్ర, ద్వితీయ బహుమతి కె.జ్ఞానేశ్వరి, తృతీయ బహుమతి యస్.నూతన వర్మ, కె.హారిక, మధు అదేవిధంగా డ్రాయింగ్ పోటీలు కూడా నిర్వహించి గెలుపొందిన వారికి ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమం పాఠశాల సిబ్బంది యస్.శిరీష, బి.సునీత, డి.రాణిల ఆధ్వర్యంలో నిర్వహించగా విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.